క్లుప్తంగా

ఫేర్‌వెల్ సందడి



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

కొత్తవలస: మండలంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన తృతీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో సందడి చేశారు. కళాశాల డైరెక్టర్ కె.మహేశ్వ రరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎస్.ఈ. కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

జాకేరులో ఫీవర్ సర్వే



సర్వే చేస్తున్న ఏఎన్‌ఎం లక్ష్మి

వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో ఆరోగ్య సిబ్బంది 50వ రౌండ్ ఫీవర్ సర్వే సోమవారం నిర్వహించారు. గృహసందర్శన చేసి ప్రజల ఆరోగ్యంపై ఆరా తీశారు. జ్వరాలతో పాటు జలుబు, కీళ్ల నొప్పులు తదితర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏఎన్‌ఎం లక్ష్మి, వలంటీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాలకు రాత పరీక్ష



రాత పరీక్షకు హాజరైన విద్యార్థులు

చీపురుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ప్రాంగణ నియామకాలకు సంబంధించి విద్యార్థులకు సోమవారం రాత పరీక్ష నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.విజయలక్ష్మి చెప్పారు. సాంకేతిక విద్య డైరెక్టర్ సీహెచ్.నాగరాణి సూచనల మేరకు ఎఫాటానిక్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపిక చేసేందుకు ఈ పరీక్ష నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాత పరీక్షలో అర్హత సాధించిన వారికి కంపెనీ ప్రతినిధులు త్వరలో ఇంటర్వ్యూలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో విభాగాధిపతులు స్వామినాయుడు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠోత్సవం



పూజలందుకుంటున్న అమ్మవారు

దత్తిరాజేరు: మండలంలోని మరడాం గ్రామంలో మూడురోజుల పాటు నిర్వహించిన గంగమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఉత్సవాల్లో ఆఖరి రోజున అమ్మవారి విగ్రహాన్ని అర్చకులు ఆలయంలో ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు అన్న సమారాధన చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.సర్పంచ్ పోతల రామలక్ష్మి, శంకరరావు దంపతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆశాజనకంగా జీడి పూత



ఎల్.కోట మండలం శ్రీరాంపురంలో ఆశాజనకంగా ఉన్న జీడి పూత

కొత్తవలస: కొత్తవలస,ఎల్.కోట మండలాల్లో ప్రస్తుతం జీడి పంట పూత ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది పొగమంచు ప్రభావంతో మామిడి పూత మొత్తం తుడిసిపెట్టుకుపోయి కుదేలైన రైతులు ఆశలన్నీ జీడి పంటపైనే పెట్టుకున్నారు. మామిడి కంటే దాదాపు నెలరోజులు తర్వాత జీడిలో పూత వస్తుంది. దీంతో ఈ ఏడాది పొగ మంచు ప్రభావం జీడి పూతపై అంతగా పడలేదు. ప్రస్తుతం నిండు పూతతో జీడిచెట్లు కనిపిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం, సంతపాలెం, చిన్నిపాలెం తదితర గ్రామాలతో పాటు లక్కవరపుకోట మండలంలోని శ్రీరాపురం, తామరాపల్లి, గంగుబూడి, మల్లివీడు, గనివాడ తదితర గ్రామాల్లోని తోటలు అక్కడక్కడా పిందెలు దిగాయి. మామిడి నష్టాలను జీడి పంటభర్తీ చేస్తుందని రైతులు ఆశలు పెట్టుకున్నారు.

ప్రశాంతంగా పోలింగ్

- చీపురుపల్లి నియోజకవర్గంలో 83.43 శాతం పోలింగ్
- ఎస్.కోట నియోజకవర్గంలో 77 శాతం

గజపతినగరం, చీపురుపల్లి, శృంగవరపుకోట నియోజకవర్గాల పరిధిలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించా రు. 4గంటల సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లకూ ఓటు వేసే అవకాశం కల్పించారు. కొన్ని కేంద్రాల్లో 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్లు ఏర్పాటు చేశారు. వారికి క్యూలైన్లతో సంబంధం లేకుండా నేరుగా పోలింగ్ బూత్‌లోకి అనుమతించారు. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ చీపురుపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో తమ కుమారుడు వంశీకృష్ణ, కో డలు పావనితో, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి తన భర్త గణేష్‌తో కలిసి ఎస్.కోటలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద వైఎస్సార్‌సీపీ శిబిరా లను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట నియోజకర్గంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరీ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు పటిష్ట బందో బస్తు నిర్వహించారు. వైద్యసిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించారు.

– సాక్షి నెట్‌వర్క్

ఎస్.కోట నియోజకవర్గంలో మండలాల వారీగా ఓట్లు, పోలైన ఓట్ల వివరాలు

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
ఎస్.కోట	2,524	1,989	78.80
జామి	1,861	1,456	78.24
వేపాడ	1,319	934	70.81
కొత్తవలస	2,339	1,765	75.45
ఎల్.కోట	1,520	1,220	80.26
మొత్తం	9,563	7,364	77.00

గజపతినగరం నియోజకవర్గంలో మండలాల వారీగా ఓట్లు, పోలైన ఓట్ల వివరాలు

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
గజపతినగరం	1,641	1,368	83.34
బొండపల్లి	1,230	998	81.13
దత్తిరాజేరు	1,240	961	77.50
గంట్యాడ	2,064	1,654	80.00

చీపురుపల్లి నియోజకవర్గంలో మండలాల వారీగా ఓట్లు, పోలైన ఓట్ల వివరాలు

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
చీపురుపల్లి	1,513	1,255	82.94
గరివిడి	1,683	1,373	81.58
మెరకముడిదాం	989	846	85.54
గుర్ల	1,334	1,132	84.79
మొత్తం	5,519	4,606	83.43



చీపురుపల్లి: బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



చీపురుపల్లి: నాయకులతో కలిసి ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



చీపురుపల్లి: ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఆయన కుమారుడు, కోడలు



మెరకముడిదాం: ఓటుహక్కును వినియోగించుకునేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



గుర్ల: గుర్తింపు కార్డులు చూపిస్తున్న మహిళా ఓటర్లు



జామి: పోలింగ్ బూత్‌వద్ద క్యూలో ఉన్న ఓటర్లు



శృంగవరపుకోట: ఎస్.కోటలో ఓటు వేస్తున్న జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి



వేపాడ: వేపాడలోని పోలింగ్ బూత్ 139 వద్ద బారులు తీరిన ఓటర్లు



గజపతినగరం : పోలింగ్ బూత్ 100 వద్ద ఓటర్లు



కొత్తవలస: ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



వేపాడ: ఓటుహక్కు వినియోగించుకున్న డీసీసీబి చైర్మన్ చినరామునాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరీ



లక్కవరపుకోట: పోలింగ్ బూత్ వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



దత్తిరాజేరు: దివ్యాంగుడిని కుర్చీలో పోలింగ్ బూత్‌కు తీసుకెళ్తున్న సిబ్బంది



బొండపల్లి: నడవలేని స్థితిలో ఉన్న ఓటరును పోలింగ్ బూత్‌కు తీసుకు వెళుతున్న ఎస్‌ఐ రవి



వేపాడ: దివ్యాంగురాలిని పోలింగ్ బూత్‌కు తీసుకువెళుతున్న సిబ్బంది



జామి: దివ్యాంగుడిని ఓటు వేయించేందుకు తీసుకువెళుతున్న సిబ్బంది



గజపతినగరం: పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌ను పరిశీలిస్తున్న జేసీ మయూర అశోక్



గుర్ల: పోలింగ్ తీరును పరిశీలిస్తున్న చీపురుపల్లి ఇన్‌చార్జి ఆర్డీఓ వెంకటేశ్వరరావు



జామి: పోలింగ్‌బూత్ వద్ద వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ రమణకుమారి



శృంగవరపుకోట: దివ్యాంగుడిని వీల్‌చైర్‌లో పోలింగ్ బూత్‌కు తీసుకొస్తున్న వీఆర్‌ఏ



వేపాడ: వైఎస్సార్‌సీపీ శిబిరంలో నాయకులతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు



గంట్యాడ: ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమలశాఖ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు

కొత్తవలస: కార్మికుల భద్రతకు ప్రతీ కర్మాగారం యాజమాన్యం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, వారి రక్షణకు అవసరమైన భద్రతా సామగ్రిని అందించాలని జిల్లా పరిశ్రమల శాఖ చీఫ్ ఇన్‌స్పెక్టర్ డి.వి.వి.ఎస్.నారాయణరావు అన్నారు. జాతీయ 52వ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కంటకాపల్లి సమీపంలోని శారద మెటల్స్ అండ్ ఎల్లోయిస్ లిమిటెడ్ కర్మాగారంలో కార్మికులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్మికుడుకి భద్రత ముఖ్యమన్నారు. పనిలోకి వెళ్లే ముందు కార్మికులు భద్రతా సామగ్రిని ధరించాలని, వీరిని యాజమాన్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వారం రోజులుగా యాజమాన్యం కార్మికులకు వివిధ పోటీలు నిర్వహించగా, విజేతలకు అధికారి నారాయణరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ మెకానికల్ జనరల్ మేనేజర్ అనంతకుమార్, డీజీఎం టి.వెంకటశివ, డీజీఎం హెచ్‌ఆర్ సన్యాసిరావు, ఏసీఎం ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విత్తనగుళికల తయారీపై అవగాహన

రేగిడి: మండలంలోని చాటాయవలస గ్రామంలో విత్తనగుళికల తయారీపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పీఆర్‌పీ సీహెచ్ శారద, గౌరీశ్వరరావు, పార్వతమ్మ విత్తనగుళికల తయారీని ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. తొమ్మిది రకాలైన విత్తనగుళికల తయారీకి ముందు బీజామృతంతో విత్తన శుద్ధిచేసి, తర్వాత బంకమట్టి, ఘనజీవామృతం, బూడిద, సరిపడ నీరు, ఒకదాని తర్వాత ఒకటి వేసి నానబెట్టాలి. ఇలా చేసిన విత్తనాలను పొలంలో జల్లుకుంటే పంటకు పట్టే చీడపీడలు, తెగుళ్లను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం గోవిందరావు, ఎంపీటీసీ పొగిరి అప్పలనాయుడు, ఐసీఆర్‌పీలు పైల తవిటినాయుడు, కె.రమణ పాల్గొన్నారు.



రైతులకు విత్తనగుళికల తయారీపై వివరిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

అన్నదానం

మెంటాడ: మండల కేంద్రంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ 17వ వార్షికోత్సవం పురస్కరించుకుని, భక్తులకు సోమవారం అన్నదానం చేశారు. పట్టణ వాసులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దాదాపు 4 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై, స్వామి అన్నప్రసాదం స్వీకరించారు.

పందుల బెడద తొలగించండి



గజపతినగరంలోని దిగువ వీధిలో పందుల స్వైర విహారం

గజపతినగరం: గజపతినగరం, పురిటిపెంట మేజర్ పంచాయతీల్లో పందుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పందులు గుంపులుగా వీధుల్లో స్వైర విహారం చేస్తూ పరిసరాలను అధ్వానంగా చేస్తున్నాయని స్థానికులు అంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పందుల బెడద లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీతంరాజు సుధాకర్ గెలుపు ఖాయం



మీడియాతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

రామభద్రపురం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు ఖాయమని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు జోష్యం చెప్పారు. ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఓటరు స్లిప్పుల పంపిణీ శిబిరాన్ని పరిశీలించిన వారు పోలింగ్ జరుగుతున్న తీరును ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వారు పోలింగ్ సరళిని పరిశీలిస్తే సీతారాం గెలుపు తథ్యమన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, కనిమెరక అప్పారావు, చొక్కాపు శ్రీనివాసరావు, నాగిరెడ్డి కామేశ్వరరావు, చింతల ఉమామహేశ్వరరావు, కనిమెరక శ్రీనివాసరావు,పెంకి శేఖర్, పువ్వల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ శిబిరాలను ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల జరుగుతున్న తీరు, పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ప్రజాసంక్షేమానికే ప్రజలు పట్టంగడతారని, ప్రజల బాగోగుల కోసం పరితపించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కే ఓటర్లు ఓటు వేశారని, ఆయన గెలుపు ఖాయమన్నారు.